అనుదినం...జనసర్వం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4 పేజీలు | ఆదివారం,జులై - 2024



ఆగుతూ...సాగుతూ వ్యవసాయం

- రైతన్నకు కావాలి సహాయం
- కష్టాల నుంచి రైతన్నను గట్టెక్కించాలి
- రైతన్నను చుట్టుముడుతున్న సమస్యలు
- కురువని వర్షాలు...

ముందుకు సాగని ఖరీఫ్

- ఆందోళనలో అన్నదాతలు

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం ఆగుతూ.. సాగుతూ... నత్తను తలిపిస్తోంది. జిల్లాలో 80 శాతం వర్షాధారంగానే సాగవుతోంది. ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో రావడం లేదు. దీంతో ఖరీఫ్ సాగు కష్టాలో పడింది. ఈ సమయంలో ప్రభుత్వం రైతన్నకు నిలబడాల్సిన అవసరం ఉందని రైతు సంఘాలు బావిస్తున్నాయి.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వర్షాబావ పరిస్థితుల్లో ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలో రైతుకు సలహాలు సూచనలు ఇవ్వాలి. ఇప్పటి వరకు నదులు పారక రిజర్వాయర్లు నిండక కాల్వలకు నీరు రావడం లేదు. దీంతో మెట్ట సాగుతో పాటు వరి పంటలపై నీళి నీడలు కమ్ముకున్నాయి.

ఆగుతూ... సాగుతూ...

ఈసారి ఖరీఫ్ సాగు నత్తను తలిపిస్తోంది. ముఖ్యంగా ఖరీఫ్‌లో సాగయ్యే పత్తి,వరి,కంది,మొక్క జొన్న పంటలకు ఆశించిన స్థాయిలో విత్తనాలు సాగుచేయలేదు. ఖరీఫ్ గడువు ముగిసినా..పూర్తి స్థాయిలో విత్తనాలు పడలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం విస్తీర్ణం 3,35,863 ఎకరాలు కాగా ఇప్పటి వరకు సాగయ్యింది కేవలం 51424 ఎకరాలు మాత్రమే. నారాయణపేట జిల్లాలో మొత్తం సాగు కావాల్సింది 429082 ఎకరాలయితే.. ఇప్పటి వరకు 178066 ఎకరాలు మాత్రమే. నాగర్‌కర్నూల్ జిల్లాలో 528279 ఎకరాలు సాగుకు 106872 ఎకరాలు సాగయ్యింది. వనపర్తి జిల్లాలో 241726 ఎకరాలకు 44,869 ఎకరాలు మాత్రమే సాగయ్యింది. వర్షాలు ఇలాగే ఉంటే మునుముందు పంటలు సాగవుతాయనే నమ్మకం లేకుండా పోయింది.

రైతన్నకు కావాలి సహాయం

రైతాంగానికి తెలంగాణ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలవాలి. అయితే ఇప్పటి వరకు రైతుకు నేరుగా రుణం ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావడం లేదు.ఖరీఫ్ మొదలయ్యి రెండు నెలలు కావస్తున్నా..నేటికి పంట రుణాలు పూర్తి స్థాయిలో ఇవ్వడం లేదు. ముఖ్యంగా నాబార్డు నుంచి రుణ లక్ష్య ప్రకటన సైతం ఇటీవలనే వచ్చింది. ముఖ్యంగా మహబూబ్‌నగర్‌కు 4929.41 కోట్లు రుణాలు రైతులకు ఇవ్వాలని నిర్ణయించారు. గద్వాల రైతాంగానికి 4091.41 కోట్లు, నారాయణపేటకు 2768.15 కోట్లు , నాగర్‌కర్నూల్ జిల్లాకు 5447.02 కోట్లు, వనపర్తి జిల్లాలో 8453.94కోట్లు ఇవ్వాలని నాబార్డు రుణ లక్ష్యంగా నిర్ణయించారు. ప్రతి ఏటా రుణ లక్ష్యం నిర్ణయించి తక్కువ శాతంలో రైతులకు పంట రుణాలు ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

కురువని వర్షాలు... రైతుల ఆందోళనలు

జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదయ్యింది. గతేడాదితో పోల్చితే ఈసారి మైనస్‌లో ఉంది. కోయిల్ సాగర్, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తితో పాటు రిజర్వా యర్లు వెలవెల బోతున్నాయి. శ్రీశైలం,జూరాల రిజర్వాయర్లే ఆయువు పట్టుగా ఉండేది. ఈసారి వర్షాలు లేక నీరు కరువై పంటలు ఎండిపోయే అవకాశాలు ఉన్నాయని రైతు సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కష్టాల నుండి గట్టెక్కించాలి : రైతులను ఖరీఫ్ కష్టాల నుండి ప్రభుత్వమే గట్టెక్కించాలని రైతు సంఘాల వారు రైతులు కోరు తున్నారు. ముఖ్యంగా వర్షాబావ పరిస్థితులను అంచనావేసి అత్యల్పంగా వర్షాలు కురిసిన ప్రాంతంలో రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

రైతన్న చుట్టు సమస్యలు : ఉమ్మడి జిల్లాలో రైతన్న చుట్టు సమ్యలు చుట్టు ముడుతున్నాయి. ముఖ్యంగా ఖరీఫ్‌లో సాగు చేసే పంటలను రైతులకు సరైన అవగాహన కల్పించడం లేదు. ఖరీఫ్ దెబ్బతింటే దీని ప్రభావం రబీలో సైతం ఉంటుంది.ఈసారి రిజర్వాయర్లు నిండకపోతే రబీలో సైతం నీరు ఆశించిన స్థాయిలో లభించదు. రబీలో సాగయ్యే విత్తన పత్తి, కంది,పెసర, కుసుమ, పప్పు శనగ వంటి పంటలపై తీవ్ర ప్రబావం పడుతోంది.

నవతెలంగాణ



వర్షాలు వస్తే ఇప్పటికీ..

అన్ని పంటల సాగుకు అనుకూలమే

- వ్యవసాయ అధికారి మహేష్

వ్యవసాయ సాగుకు అనుకూలమైన అదును మండల వ్యాప్తంగా ఎక్కడ కాలేదు.భూమిలో విత్తనాలు వేసిన రైతుల పరిస్థితి అలా ఉంటే నేటికీ భూమిలో విత్తనాలు వేయక వర్షం కోసం ఎదురుచూస్తూ కాలం వెళ్ళిపోతుంది అంటూ కొందరు రైతులు ఎదురు చూస్తున్నారు. సిద్ధంగా ఉండాలంటున్న బల్మూరు మండల వ్యవసాయ అధికారి మహేష్ తో ముఖా ముఖి..

నవతెలంగాణ - బల్మూరు



నవతెలంగాణ: ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వర్షాలు మరియు పంటల సాగు ఎలా ఉన్నది?

వ్యవసాయ అధికారి: ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. పెద్ద వర్షాలు వచ్చి కాలువలు కుంటలు పారలేదు. చెరువుల్లోకి అడుగంటు నీళ్ల కూడా మండలంలో ఎక్కడ లేదనే చెప్పొచ్చు. జూన్ నెలలో 141.8వర్షపాతం నమోదు కాగా సాధారణ వర్షపాతం 51.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఈ వానాకాలంలో మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు పంటల సాగు మోస్తరు స్థాయిలోనే సాగు చేశారు. ఇప్పటివరకు మండలంలో పత్తి 3595 ఎకరాలలో సాగు చేయగా, మొక్కజొన్న 1840 ఎకరాల్లో, మరియు జొన్న 320 ఎకరాల్లో, కందులు 162 ఎకరాల్లో, సాగుతున్నట్లు అంచనా వేయడం జరిగింది. ఏదేమైనా గతంలో వర్షాల కన్నా ఈ సీజన్లో తక్కువగా ఉన్నాయని, రైతన్నల పంటల సాగు కూడా తగ్గిందని చెప్పొచ్చు.

నవతెలంగాణ: వానకాలం సాగుకు ఇంకా అవకాశం ఉందా?

వ్యవసాయ అధికారి: ఉంది.. ఇప్పటికీ విత్తనాలు వేసిన రైతులు వర్షాలు లేని కారణంగా పంట చేను తమకు తోచిన విధంగా కాపాడుకుంటున్నారు. బోర్లు ఇతర నీటి సాధనాల ద్వారా నీటి వసతులను కల్పిస్తూ పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ వానాకాలంలో సాగు చేసేందుకు ఇంకా అవకాశం ఉందని ఈనెల జూలై 15 వరకు పూర్తిస్థాయిలో అన్ని పంటలను రైతులు వేసుకునే అవకాశం ఉందని.. అందుకు రైతులు సిద్ధంగా ఉండాలి. రైతులు ఆందోళన చెందక ఇంకా 15 రోజుల సమయం ఉంది కనుక సద్వినియోగం చేసుకొని పంటలు సాగు చేసేందుకు ముందుకు సాగాలి. ఈ వాన కాలంలోనే దాదాపు 26 వేల ఎకరాలలో వరి సాగుకు అవకాశం ఉంది. వరి పంట నారుమడి దశలో ఉంది నీటి వసతి ఉన్న రైతులు వేసిన నారుమడి అంచనా ఇంతకన్నా ఎక్కువే ఉండొచ్చు అని అంచనా. ఎక్కువలో ఎక్కువగా అంచనా ప్రకారం 3900 ఎకరాల వరి సాగు అవ్వచ్చని ఆశిస్తున్నాము.

నవతెలంగాణ: ఖరీఫ్ రైతులకు మీరిచ్చే సూచనలు?

వ్యవసాయ అధికారి: వాన కాలంలో పంటలు సాగు చేసేందుకు రైతులు వీధిగా కొన్ని సూచనలు పాటించాలి. రైతులు తమకు వచ్చిన సందేహాలను తరచూ వ్యవసాయ అధికారులను అడిగి సలహాలు తీసుకోవాలి. విత్తనాలు కొనుగోలు సమయంలో కొనుగోలు కేంద్రాలలో రైతులు తప్పనిసరిగా విత్తనాలకు సంబంధించిన రసీదులను అడిగి తీసుకోవాలి. విత్తనాల ఎంపికలో అనుమానాలు ఉంటే లేదా మొలక ఎత్తని విత్తనాలు ఉంటే వ్యవసాయ సిబ్బందికి తెలియచేయాలి. నకిలీ విత్తనాలు ప్యాకింగ్ లేని లూజు విత్తనాలు అమ్మినట్లు ఎవరైనా ఉంటే వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదు.మరియు అట్టి వారి సమాచారాన్ని సంబంత పోలీసు అధికారులకు వ్యవసాయ అధికారులకు తెలియజేయాలి. నకిలీ విత్తనాలు లూజు విత్తనాలు అమ్మినట్లుగా గుర్తించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. విత్తన కొనుగోలు సమయంలో రైతులు ఇప్పటికీ జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఉంది.

నవతెలంగాణ: మెట్ట భూముల రైతుల పరిస్థితి ఏమిటి?

వ్యవసాయ అధికారి: వర్షాధారిత మెట్ట రైతులు సాగు చేసే వ్యవసాయ భూములు సుమారు మూడువేల నుండి 4000 ఎకరాల వరకు ఉండొచ్చు. కొందరు రైతులు నీటి వసతి కలిగిన వారే ప్రస్తుత ఖరీఫ్ సాగు చేసినట్లు భావిస్తున్నాం. మొత్తం ఖరీఫ్ సాగు అంచనా ఈ వానాకాలంలో 26 వేల ఎకరాలు ఉంటుంది. కానీ మెట్ట రైతులు పూర్తిగా వర్షాధారిత రైతులు. సాగు చేసేందుకు ముందుకు సాగకపోవడంతో ప్రస్తుతం 5087 ఎకరాలలో మాత్రమే సాగు కొనసాగుతుంది.
























న్యాయంచేయాలి

వనపర్తి రూరల్

నీట్,యూజిసి 2024 ప్రవేశ పరీక్షలపై ఎడతెగని చర్చలు పార్లమెంట్ మొదలు కొని సుప్రీం కోర్టు వరకు నడుస్తున్నా యని జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు గంధం నాగరాజు ఒక ప్రకటనలో తెలి పారు. ఆయ న దీన్ని ఉద్దేశించి మా ట్లాడుతూ ప్రవేశ పరీక్ష విధానం ఎవరి ఆధీనంలో ఉండ గలదో వారే ఎలాంటి తప్పిదా నికైనా బాధ్యులు అనే ది దాని సారాం శం అని దాన్ని గుర్తిం చుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉం దని ఆయన అన్నారు.





ఆధునిక వ్యవసాయం ద్వారానే అధిక దిగుబడి

- ఈసారి రుతుపవనాలు ఆశాజనికం
- ముందస్తు విత్తనం వేయడం సరికాదు
- వర్షాదార పంటలపై దృష్టి సారించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి బీ. వెంకటేష్



ఆధునిక వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు. ఈ ఏడాది రుతుపవనాలు ఆశాజనకంగా ఉన్నాయి. అకాల వర్షాలకు దుక్కులు సిద్ధం చేసుకోవాలి తప్ప ముందస్తు విత్తనం వేయడం సరికాదు.వర్షాదార పంటలైనా పత్తి, మొక్కజొన్న కందులు, జొన్న వంటి సాగులో అధిక దిగుబడులు సాధించాలని మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి బీ. వెంకటేష్ అన్నారు. ఖరీఫ్ ప్రారంభ సమయంలో ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ :ఈఏడాది రుతుపవనాలు ఆశించిన స్థాయిలో వస్తాయా... ?

జేడీఏ : గతేడాది కంటే ఈసారి రుతుపవనాలు బాగానే వచ్చే అవకాశాలున్నాయి. ఇప్పటికే వాతావరణం మారింది. అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయి.జిల్లా వ్యాప్తంగా 80 శాతం దక్కులు పోతం చేశారు. రబీలో వేసిన వరి కోతలు ముగిశాయి. ఇక రైతాంగం మొత్తం ఖరీఫ్‌పై దృష్టి మళ్లీంచారు.

నవతెలంగాణ :సాగుపై రైతులకు మీరిచ్చే సూచనలు ఏమిటి ?

జేడీఏ : వరి తప్ప జిల్లాలో సాగయ్యే పంటలన్నీ వర్షాదార పొంటలే ముఖ్యంగా మక్క, పత్తి,కందులు వర్షాదారం మీదనే ఆదార పడి సాగు చేస్తారు.ముఖ్యంగా రైతులు ఎక్కువ మంది వట్టి దక్కులో పత్తిని సాగు చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ఏమాత్రం వర్షం వెనక ముందు అయినా... విలువైన పత్తి విత్తనాలు మొలకెత్తవు.అందుకే దుక్కి 14 ఇంచులు తడిస్తేనే విత్తనం వేయాలి.వరి కోత తర్వాత చాలా మంది రైతులు వరి కొయ్యలను కాల్చు తున్నారు. ఇది సరికాదు. కల్చితే వాతావరణం కాలుష్యంతో పాటు భూమి సారం కోల్పోతుంది. అందుకే దక్కిలోనే నానబెట్టి దున్నితే భూమికి సారం అవడమే గాక కాలుష్యం తగ్గుతోంది. దుక్కులు దున్నితే...అందులో నుంచి బయటకు వచ్చిన పురుగులను కొంగలు,కాకులు తినేయడం వల్ల మనకు పురుగు బాద తక్కుతోంది.

నవతెలంగాణ :యాంత్రీకరణపై ప్రభుత్వ సహకారం ఏమైనా ఉంటుందా.. ?

జేడీఏ : యాంత్రీకరణ విషయంలో ఇంకా ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదు. ముఖ్యంగా కొత్త యంత్రాలకు అనుమతులు వస్తే.... తెలియ చేస్తాం.

నవతెలంగాణ : రైతు బందు విషయంలో ప్రోగ్రేస్ ఏమిటి ?

జేడీఏ : మొన్నటి వరకు రైతు బందు పథకం ద్వారా చిన్న పెద్ద రైతులందరికీ డబ్బులు వేశాం. 202051 మందికి 20,17,217 కోట్ల రూపాలయను అందజేశాం.కోర్టు కేసులు, వివాస్పద భూములకే రైతు బందు పడలేదు. ఇక పంట రుణాలు రైతుబంధుపై ఇంకా ఎటువంటి ఆదేశాలు రాలేదు. వచ్చిన వెంటనే రైతులకు సమాచారం ఇస్తాం.


నవతెలంగాణ : ఎరువుల వాడకంపై మీరిచ్చే సూచనలు ఏమిటి ?


జేడీఏ : ముఖ్యంగ ఎక్కువ శాతం సాంప్రదాయ ఎరువులనే వాడాలి.జీనుగను పెంచి పొలంలో దున్నితే మంచి లాభదాయంకా ఉంటుంది. దీనివల్ల భూసారాన్ని కాపాడుకోవచ్చు. రైతులు ఎరువులను కొనుగోలు చేస్తే.. బిల్లులు అడిగి తీసుకోవాలి. పంట చేతికి వచ్చేదాక బిల్లులు దాచిపెట్టాలి. ఒకవేల నకిలీ విత్తనాలు అని తేలితే బిల్లు ద్వారా ఎజెన్సీ వారిపై ఫీర్యాదు చేయవచ్చు.















విత్తన శుద్ధితో అధిక దిగుబడులు

- మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్.



నవ తెలంగాణ ఆత్మకూరు

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య ముఖ్యంగా వరి పంటకు విత్తన శుద్ధి చేసుకోవడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని ఆత్మకూరు వ్యవసాయ మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలు విషయాలు నవ తెలంగాణతో పాలు పంచుకున్నారు.

నవతెలంగాణ : విత్తన శుద్ధి ఎలా చేయాలి?

వ్యవసాయ అధికారి : వరి విత్తనాలు వాటిలో ఆర్ఎన్ఆర్ అనుకూలమైనది, విత్తనాలు తీసుకొని 24 గంటలు నానబెట్టి ఒక కిలో విత్తనాలకు ఒక గ్రామ్ కార్బోడిజం విత్తన శుద్ధి చేసి మడలల్లో చల్లినట్లయితే మొలకలు బలంగా అధికంగా వస్తాయి.

నవతెలంగాణ : ప్రత్తి ,కంది పంటలకు ఎలాంటి మెలుకువలు తీసుకోవాలి?

వ్యవసాయ అధికారి : ఈ పంటలకు 20, 30 రోజులు దాటిన వాటికి కలుపు తీసుకోవాలని లేదా కలుపు మొక్కల నివారణకి హిమజా ఫెర్రస్ పిచికారి చేసినచో కలుపు మొక్కలు తొలగిపోయి మొక్కలు బలంగా పెరిగే అవకాశం ఉంది.

నవతెలంగాణ : పత్తి, కంది, పంటల మొక్కల పెరుగుదలకు ఎలాంటి మెలకులువలు పాటించాలి?

వ్యవసాయ అధికారి : వర్షం పడిన తర్వాత కంది ,పత్తి మొక్కలకు 20 కేజీల యూరియా 10 కేజీల పొటాష్ తో కలిపి మొక్కలకు చల్లినచో మొక్కల ఎదుగుదల పెరిగే అవకాశం ఉంటుంది.


నవతెలంగాణ : మండలంలో ఇదివరకు వేసిన పంటల వివరాలు?

వ్యవసాయ అధికారి : మండలంలో 1,795 ఎకరాలలో పత్తి పంట రైతులు వేసినట్లు ,390 ఎకరాలలో కందులు,19 ఎకరాలలో ఆముదం ఇప్పటివరకు వేసినట్లు ఆయన పేర్కొన్నారు.











రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలి..

నవతెలంగాణ -వెల్దండ

రైతులు ఖరీఫ్ సీజన్లో వారి వారి వ్యవసాయ పొలాలలో వారు సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు చెప్పి నమోదు చేసుకోవాలని పెద్దాపూర్ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి గణేష్ సూచించారు. వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో వ్యవ సాయ విస్తరణ అధికారి గణేష్ రైతులు సాగు చేసిన పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించారు.



మాజీ సర్పంచ్ ఆత్మహత్య



నవతెలంగాణ-గండీడ్

మాజీ సర్పంచ్‌ఆత్మహత్యకు పాల్పడిన ఘటనగండీడ్ మండల కేంద్రం లో శనివారం చోటు చేసుకుంది. పోలీసులుతెలిపిన కథనం మేరకు.. గ్రామానికి చెందిన తమ్మలి రామచంద్రయ్య(55) శనివారం ఎవరు లేని సమయంలో ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని అనుమానా స్పదంగాఆత్మహత్యకు పాల్పడ్డారని మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

శివసేనారెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ బాలానగర్

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రస్తుత యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనా రెడ్డి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు.హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఆయన ప్రమాణస్రీకారం చేశారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పలువురు ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్రస్థాయి నాయకులు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ప్రమాణ స్వీకారం చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనా రెడ్డిని రాజాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లేపల్లి భరత్ రెడ్డి, చెన్నవెల్లి కిష్టారం శివకుమార్ రెడ్డి, వెంకట్ నాయక్, తిరుమలాపూర్ శీను, తదితరులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు..

ఎస్సీకార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు ఘన సన్మానం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఎస్.ప్రీతంను జిల్లా దళిత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.సాయిబాబా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రీతంకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం చేశారు. చైర్మన్ కు సాయిబాబా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు దళిత్ కాంగ్రెస్ విభాగం నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల సిబ్బందికి అభినందనలు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

అటానమస్ హెూదా పొందిన ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల సిబ్బందికి ఉన్నత విద్యా కమిషనర్ అభినందనలు తెలిపింది. ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు అటానమస్ స్టేటస్ అర్హత సాధించిన శుభ సందర్భంగా శనివారం కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్. డాక్టర్. యం. విజయ్ కుమార్ ను హైదరాబాదులోని ఉన్నత విద్యా కమిషనర్ దేవసేన నుశాలువాతో సన్మానించిన అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ కళాశాలకు అటానమస్ గుర్తింపుతో పాలమూరు యూనివర్సిటీ పరిధిలోఅరుదైన గౌరవం దక్కిన ఏకైక మహిళా డిగ్రీ కళాశాల అని చెప్పారు.కళాశాల చుట్టూ ఉన్న గ్రామీణ ప్రాంతాల మహిళల విద్యాభివృద్ధికి కారణమవుతుందని, భవిష్యత్తు అంతా అటానమస్ కాలేజీలదేనని అందుకే నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలని సూచిస్తూ స్వయం ప్రతిపత్తి హెూదా కోసం కృషి చేసిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. జాయింట్ డైరెక్టర్. డాక్టర్. ప్రొఫెసర్. జీ. యాదగిరి మాట్లాడుతూ అటానమస్ వైపు వెళ్తేనే పరిశోధనలకు ప్రాధాన్యం పెరుగుతుందని, మహిళలను నైపుణ్యాలు కలిగిన వారీగా తీర్చిదిద్దేందుకు, విద్యార్థుల్లో సబ్జెక్టు నైపుణ్యాలు మాత్రమే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, పరిస్థితులకు అనుగుణంగా స్పందించగలిగే సత్తాను పెంపొందించాలన్నారు.అనంతరం జాయింట్ డైరెక్టర్. డాక్టర్. డిఎస్ఆర్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ ఈ కళాశాల స్వయం ప్రతిపత్తికి సంబంధించి మొదటిసారి 5 నుంచి ఆరు సంవత్సరాల పాటు మంజూరు ఉంటుందన్నారు. అకాడమిక్ సంవత్సరాన్ని సక్రమంగా నడిపించేందుకు వీలు కలుగుతుందన్నారు. అలాగే గుర్తింపు పొందిన పరిశ్రమలకు అనుకూలంగా కోర్సులను మార్పు చేసి శిక్షణ ఇస్తే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ కెప్టెన్. డాక్టర్. ఎం. విజయ్ కుమార్ మాట్లాడుతూ అటానమస్ హెూదా దక్కిన ఏకైక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల కావడంతో మరింత బాధ్యత పెరిగిందని పరిశోధనలకు ప్రాధాన్యం ఉంటుందంటూ, మహిళల నాణ్యమైన విద్యా విధానానికి కళాశాల సిబ్బంది సమిష్టి కృషితో ముందుకెళ్తానని తెలిపారు.

విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన

నవతెలంగాణ- హన్వాడ

హన్వాడ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో సురక్ష పోలీస్ కళాబృందం వారిచే సామాజిక అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాలలు ప్రిన్సిపల్ స్పందన మండల ఎస్సై సాయిబాబా పోలీస్ బృందం పాల్గొని మాట్లాడారు.. బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో పెద్దవాళ్ళు చెప్పినట్లు కష్టం చేసిన వారు ఎన్నడూ చెడిపోరని పోలీస్ కళాబృందం సభ్యులు మాటలు పాటలు ద్వారా వివరించారు .మన దేశంలో యువత స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదుగుతున్న విషయం చూస్తూనే ఉన్నామని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్య వైపు గ్రామీణ యువత దృష్టిసారించి తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చిన్న వయసులో ప్రేమ అంటూ మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు వంటి చెడు అలవాట్లను అలవర్చుకుంటే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించమన్నారు. ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని పోలీస్ కళాబృందం సభ్యులు వివరించారు పిల్లలను ఉత్తమ మార్గం వైపు నడిపించేందుకు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు సమయం కేటాయించడం శ్రద్ధ తీసుకోవడం అవసరమన్నారు. బాల్య వివాహాల వలన వ్యక్తిగత అనర్థాలు జరగడమే కాకుండా సమాజానికి తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. అలా చేయాలని ప్రయత్నిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేయాలన్నారు. సైబర్ నెరగాల వలలో పడకూడదని అనుకోని విధంగా మాయమాటలతో అకౌంట్లో నుండి ఎవరైనా డబ్బులు పోగొట్టుకున్న ఎడల సైబర్ హెల్ప్ లైన్ 1930కి 24 గంటల లోపు కాల్ చేయాలని సూచించారు. యువత సామాజిక మాధ్యమాలు మొబైల్ ఫోన్లు మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టించి పనిచేయడంలోనే శక్తి సామర్థ్యాలు గౌరవం హెూదా పొందాలన్నారు. రకరకాల పద్ధతులతో మాయమాటలు చెప్పి పిల్లలను అమ్మాయిలను యువతను మహిళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాంటి అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత ప్రాంతానికి చెందిన పోలీసులకు లేదా వందకు ఫోన్ చేసి తెలియజేయాలని కళాబృందం సభ్యులు వివరించారు. మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్పీ జానకి ధారావత్ సందేశాన్ని కళాబృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం ఉపాధ్యాయులు కానిస్టేబుళ్లు శేఖర్ గౌడ్ అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు.



అరుణ సేవలు మరువలేనివి

- మహిళా సమస్యల పట్టించుకోని కేంద్ర ప్రభుత్వానికి మహిళలే బుద్ధి చెప్పాలి
- ఐద్వా రాష్ట్ర నాయకురాలు జ్యోతి



నవతెలంగాణ-మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా హక్కుల కోసం వారి సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసిన అమరజీవి అరుణ సేవలు మరువలేని నిరంతరం మహిళా హక్కుల కోసం పేద ప్రజల కోసం పోరాటం చేసి ప్రభుత్వాలు నిర్బంధాలు పెట్టిన, అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టిన జైల్లో భయపడకుండా నిరుపేద మహిళ కోసం పోరాటం చేసిన అమరజీవి మాజీ సర్పంచ్ అరుణ పాలమూరు జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని ఐద్వా రాష్ట్ర నాయకురాలు జ్యోతి అన్నారు. అరుణ నాలుగో వర్ధంతి సందర్భంగా మండలంలోని వాడ్యా ల గ్రామంలోని తంగెళ రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ .నరసింహ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా వారి రాజకీయ స్వార్థాలే చూసుకున్నాడు తప్ప పేద ప్రజల సమస్యలు ఏనాడు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతోమంది నిరుద్యోగులు కష్టపడి చదువుకుంటే నీట్ పరీక్ష లీకేజీ చేసి పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభు త్వానికి విద్యార్థులు తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన దేశంలో రోజురోజుకు మహిళపై అత్యా అత్యాచారాలు పెరిగిపోయినవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ఎన్నికల సమయంలో బెల్టు షాపులు ఎత్తివేస్తామని చెప్పి నేటి వరకు కూడా అమలు చేయలేదని మంచినీళ్ల లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. కానీ బెల్ట్ షాపులు లేని గ్రామాలు లేవని తెలిపారు.ఆడపిల్లలు పుడితే ప్రభుత్వాలు రక్షణ కల్పిస్తామని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో సగం భాగం మహిళలు ఉన్నారని అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమాలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన అరుణ ఆశయాలను వారి కుటుంబ సభ్యులు కొనసాగించడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు. అరుణ ఒకపక్కన మహిళా హక్కుల కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తూనే కుటుంబాన్ని కూడా ఎంతో సేవచేశారని తెలిపారు.పేదలు చదువుకుంటే అన్ని రంగాలల్లో రాణిస్తారని లక్ష్యంతోనే కొడుకును కూతురు ఉన్నత చదువులు చదివిపించారని తెలిపారు. అరుణ మన మధ్యలో లేకున్నా ఆమె చేసిన సేవలు నిరంతరం గుర్తు ఉండిపోతాయని తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎంతోమందికి సేవ చేశారని తెలిపారు. అరుణ పేద పిల్లల విద్యా కోసం ఎంతో శ్రమించే వారిని విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని లక్ష్యంతో ఉన్నత సదువులు చదువుకున్నారని ఆమె అకాల మరణం కుటుంబానికి కాకుండా పార్టీకి తీరని లటు అని తెలిపారు.పేద పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉద్దేశంతోనే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు వారి పై చదువులకు చేయూతను అందించడానికి వారికి ఆర్థికంగా, సామాజికంగా, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. అంతకుముందుకు వాడియాల గ్రామంలో అరుణ స్వగృహంలో ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె సమాధి వద్ద కామ్రేడ్ అరుణ స్తూపం వద్ద పూలమాలేసి కుటుంబ సభ్యులు తో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకులు పద్మ, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, కురుమూర్తి, సుధాకర్, కురుమూర్తి, బాలయ్య, టీఎన్జీవో జడ్చర్ల తాలూకా అధ్యక్షులు తిరుపతి, జగన్, దీప్లానాయక్, వెంకటయ్య కుటుంబ సభ్యులు సృజన్ చక్రవర్తి, సుదీప్తి, రేణుక, జంగయ్య, కృష్ణయ్య, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమాజంలో మార్పు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు

విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని పేద విద్యార్థుల పై చదువుల కోసం అమరజీవి అరుణ ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారని వారి ఆశలను కొనసాగించడానికి పేద విద్యార్థులకు పై చదువుల కోసం చేయూత అందించాలని లక్ష్యంతో విద్యార్థులకు పారితోషికం అందించామని తెలిపారు.అరుణ నాలుగో వర్ధంతి సందర్భంగా వాడియల్ గేటు వద్ద తంగళ్ళ రామిరెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 10వ తరగతి , మరియు ఇంటర్మీడియట్ 15 మంది విద్యార్థులకు వారి పై చదువుల కోసం ఆర్థికంగా అందించాలని లక్ష్యంతో పదవ తరగతి 13 మంది విద్యార్థులకు 5వేల రూపాయలు, ఇంటర్మీడియట్ ఫస్ట్ బహుమతి 10 వేల రెండో బహుమతి 5000 రూపాయలను అందజేశారు.



19 - 27 వరకూ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

- కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం
- ఈనెల 19 నుండి 27 వరకు



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఈనెల 19 నుండి 27 వరకు వెల్దండ మండలం కేంద్రంలోని కేవీఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చే ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలోని బిఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత ప్రజలు అందరి కోసం ఈనెల 19 నుండి 27 వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి వైద్య శిబిరంలోబి ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేయబడునునని తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరం వెల్దండ మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ నందులి లి(వెల్దండ, కల్వకుర్తి మెయిన్ రోడ్డు) నిర్వహిస్తున్నమన్నారు. నియోజక వర్గ ప్రజలు అందరు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో...ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి .పాటు.యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్, బీసీసెల్ నాయకులు సైదులు,ఎస్సీ సెల్ నాయకులు శేఖర్,యువజన కాంగ్రెస్ నాయకులు బాలరాజు,అంజి,మాజీ సర్పంచ్ లు పంతుల,లక్ష్మణ్ నాయక్,నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,వెంకట్ నాయక్, వెంకట్రాం, యాదగిరి, జయంత్‌రెడ్డి,గణ్యానాయక్,నగేష్,నారాయణ,ఉపేందర్,అల్లజీ,మల్లేష్,వెంకటేష్,లక్ష్మణ్,శ్రీను, రఘు, రాజు,మల్లయ్య,కొండల్ యాదవ్,రమేష్ నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అరుణ 4వ వర్ధంతి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

అరుణ 4వ వర్ధంతిని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శనివారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లేగోపాల్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ పద్మ అరుణచిత్రపటానికి పూలమాల తో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిల్లే గోపాల్ మాట్లాడుతూ అరుణ విద్యపై గట్టి పట్టుదల ఉండేదని అన్నారు. అవిశ్వాసం తోనే పెళ్లి అయ్యాక డిగ్రీ, పీజీ, పూర్తి చేసిందన్నారు.అంతటితో ఆగకుండా పిల్లలు చదువు పట్ల పూర్తి శ్రద్ధ తీసుకుందని బాబుకు జాబు వచ్చేదాకా చదివించిందని అమ్మాయికి డాక్టరు చేసిందన్నారు. అంతటితో ఆగక సీపీఐ(ఎం) మహనీయుల ఆత్మకథల పుస్తకాలు అట్లాగే మహిళలపై రాసిన పుస్తకాలు చదివేదని ఆయన అన్నారు.అనంతరం ఈ పద్మమాట్లాడుతూ తొమ్మిదో తరగతిలో పెళ్లి చేసుకున్న విద్యపై బాగా నమ్మకం ఉందని అన్నారు. వివాహం తర్వాత పార్టీ లో ఓల్డ్ టైమర్ గా చేరి వివిధ ధపాలుగా మహిళా సంఘం బాధ్యతలు చూసుకుంటూ టౌన్‌లో సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తగా, బాధ్యతలు తీసుకొని అంగన్వాడి జిల్లా నాయకురాలిగా ఉంటూ అంగన్వాడీలను ఒక గూటికి తెచ్చిందని అన్నారు.అంతటితో ఆగకుండా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలుగా చేసిందన్నారు. కమిటీలు ని హోదాలు చేస్తే ఎంత పట్టుదల ఉండాలని అన్నారు. సీఐటీయూ నాయకులు వి. కురుమూర్తి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)టౌన్ కార్యదర్శి బొల్లి చంద్రకాంత్,టౌన్ కన్వీనర్ రాజకుమార్, భాను ప్రసాద్,నందు,భాస్కర్,మాణిక్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.


నకిలీ విత్తనాలు, ఎరువుల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి

- ఆధునిక వ్యవసాయంతోనే రైతులు లాభాలు
- మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

సాలుపెట్టు వర్షం ద్వారా భూమి 14 ఇంచులు భూమిని తడిస్తేనే...రైతులు విత్తనాలు వేయాలి. సాగులో సమయానుకూల వ్యవ సాయ పనులు చేసి అధిక దిబడులు పొందాలని మహబూబ్‌నగర్ వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు.నవతెలంగాణ ఆయన పలు విషయాలపై చర్చించింది.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి





నవ : ఖరీఫ్ మొదలవుతున్న సమయంలో మీరు రైతులకు ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలని చెబుతున్నారు.

వ్యవసాయ అధికారి: మరో పాతిక రోజుల్లో ఖరీఫ్ సాగు ప్రారంభం అవుతోంది. అడపా దడప వర్షాలు పడుతున్నాయి. అకాల వర్షాలకు రైతులు దుక్కులను సిద్ధం చేసుకోవాలి.దుక్కులు భూమికి అడ్డంగా దున్నాలి.ఇలా దున్నడం వల్ల వర్షం నీళ్లతో భూమి పదునెక్కుతోంది. దుక్కులు దున్నడం వల్ల ఉష్ణోగ్రతలకు చీడ పీడలు చనిపోతాయి. క్రిమి కీటకాలు లేకుండా పోతాయి. ఇలా జరిగితే... వేసిన పంటలకు తెగుళ్ల సోకవు. ముఖ్యంగా పంటలు ఏపుగా పెరిగి అధిక దిగుబడులు వస్తాయి.

నవ : విత్తనాల ఎంపికు పట్ల మీ సలహాలు సూచనలు చెప్పండి

వ్యవసాయ అధికారి: మే చివరిలో సాగు ప్రారంబం అవుతోంది. మొదట కందులు, మొక్క, జొన్నలు, పెసర పత్తి పంటలను విత్తుకోవాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువ మంది వర్షం కుంటే ముందుగానే వట్టి దుక్కుల్లోనే విత్తనాలు వేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. వర్షం ఆలస్యం అయితే విత్త నాలు మురిగిపోతాయి. వేసిన విత్తనాలలో 50 శాతం అయ్యినా మొలకెత్తవు. విలువయిన విత్తనాలు చెడిపోతే మరోసారి విత్తడం వల్ల పెట్టుబడి పెరిగిపోతుంది. ముఖ్యంగా సాలుపెట్టు వర్షం 14 ఇంచులు పడితేనే విత్తనాలు వేయాలి. నాలుగైదు ఇంచుల వర్షంలో విత్తనాలు వేస్తే... దిగుబడి పూర్తిగా తగ్గుతోంది.

నవ : విత్తనాల విషయంలో మీరు ఇస్తున్న సలహాలు సూచనాలు ఏమిటి ?

వ్యవ : విత్తనాలు లైసన్సు కల్గిన డీలర్ దగ్గరనే కొనుగోలు చేయాలి. ఉద్దెర వస్తున్నాయన్న ఉత్సాహంతో బిల్లులు లేకుండా నాణ్యమైనవని చూడకుండా కొనుగోలు చేయరాదు. ఒక వేల విత్తనాలు ఏకరాణం చేతనైనా మొలకెత్తక పోతే వెంటనే వినియోగ దారుల ఫోరంలో కేసు వేయవచ్చు. పరిహారం సైతం పొందవచ్చు. అందుకే బిల్లు తప్పనిసరిగా ఉండాలి. చినిగిన, ద్వంసం అయిన ప్యాకెట్లను కొనుగోలు చేయరాదు. బిల్లులు ఇవ్వకపోతే సమీప వ్యవసాయ అధికారికి పిర్యాదు చేయవచ్చు. గ్రామానికి గుర్తింపు లేని విత్తనాలు అమ్మె దళారుల నుండి విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోరాదు. ఎవరైనా దళారులు విత్తనాలు అమ్మితే... వెంటనే వ్యవసాయ ,పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయవచ్చు. విత్తనాలు కొన్నసమయంలో బిల్లు మీద అమ్మకం దారు సంతకం తప్పనిసరిగా ఉండాలి.మొలక, పూత, కాత ఇవేవి రాకపోతే కోర్టు ద్వారా మనం పరిహారం పొందవచ్చు.

నవ : విత్తనం నాటే సమయంలో నాటిన తర్వాత మనం తీసుకోవల్సిన జాగ్రత్తలు ఏమిటి ?

వ్యవ : కొందరు విత్తనాలు వేసిన తర్వాత గుంత తీసి ఎరువులు వేస్తున్నారు. అలా చేయడం సరికాదు. విత్తనాలు వేసే సమయంలోనే అదే గుంతలో ఎరువులు వేయాలి. అప్పుడే విత్తనం ఏపుగా పెరుగుతోంది. పరుగుల మందులను అవసరం ఉంటేనే వాడాలి. సంబంధిత వ్యవసాయ అధికారులన సలహాలు సూచనలు తీసుకోవాలి. ఉక్కువ మంది రైతులు డీలర్‌ను అడిగి పురుగుల మందులను వాడుతున్నారు. ఇలాచేస్తే.. వ్యాపారులు అవసరం లేకున్నా పిచికారి చేయాలని చెబుతారు. దీంతో పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గుతోంది. ఉదయం, సాయంకాలం వేళల్లోనే పిచికారి చేయాల్సి ఉంటుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో 86 క్లస్టర్లు, 86 రైతు వేదికలు ఉన్నాయి. 5వేల ఎకరాలకు ఒక విస్తరణ అధికారి ఉన్నారు. మండలానికి ఒక వ్యవసాయ అధికారి ఉన్నారు. ఎల్ల వేలలా వీరి సలహాలు సూచనలు తీసుకొని వ్యవసాయ పంటలను కాపాడుకోవాలి.

నవ : రైతులకు సబ్సీడీలు ఏమైనా ఇస్తున్నారా...?

వ్యవ : ఇప్పటి వరకయితే..ఎటువంటి సబ్సిడీలు లేవు. ఎరువుల విషయంలో కేంద్రమే కంపెనీలకు సబ్సిడీలను ఇస్తోంది. పచ్చిరొట్టకు తప్ప ఇతర ఏ విత్తనాలకు సబ్సిడీలు లేవు. యంత్రాలు, ఇతర రుణాలకు సైతం సబ్సీడీలు ఇవ్వడం లేదు. తెలంగాణ ప్రభుత్వం మునుముందు సబ్సీడీలు ఇస్తుందో లేదో చూడాలి.

నవ : సాగు మొత్తం ఎంత, మీరు రైతులకు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి ?

వ్యవ : మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణ సాగు 3,26,567 ఎకరాలు అయితే గతేడాది 3,51, 781 ఎకరాలు సాగ య్యింది. ముఖ్యంగా రైతులు సాగు మెలుకవులు పాటించాలి. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి. సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలి. ముఖ్యంగా ఆహార పంటలపై దృష్టి సారించాలి.

కేజీబీవీలో పరిశుభ్రత కార్యక్రమం



నవతెలంగాణ-ఆత్మకూర్

మండలం బాలాకిష్టపూర్ గ్రామం లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో నిన్న ఎమ్మెల్యే దృష్టికి చెత్తా చెదారం పేరుకపోవడం తో ఆవాసన ఉందని విద్యార్థులు చెప్పడంతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నగారి ఆదేశానుసా రంతో శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో చెత్త సేకరణ, శానిటైజింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అలాగే పేరుకపోయిన మురికి గుంతను కూడా క్లీన్ చేసి, ఇప్పటి నుంచి ప్రతిరోజు చెత్త సేకరణకు గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను పంపించి క్లీన్ చేయడం జరుగుతుందని చెపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారాం నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయాలని వినతి



నవతెలంగాణ-ఆత్మకూరు

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామానికి సంబంధించిన బీమా ఫేజ్-2 కాల్వకు మరమ్మతులు చేసి సాగు నీరు అందించాలని, అదేవిధంగా లిఫ్ట్ గురించి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి గౌరవ మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి,చిన్న వెంకటేష్,విజయలక్ష్మి, కురువ సత్యన, జగన్ మోహన్, ఖాజన్న, మల్లేష్ గౌడ్, విష్ణువర్ధన్, శివ శంకర్, సత్య రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.



మీ సేవలో దరఖాస్తు చేయాలా..?

అయితే ఫోన్ పే ఉండవలసిందే

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పౌర సంబంధాలు భాగంగా వివిధ ధ్రువపత్రాల జారీ దరఖాస్తులో సులభంగా వేగంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఏళ్ల క్రితం మీ సేవలను తీసుకువచ్చింది. అయితే మారుమూల ప్రాంతాలలో దరఖాస్తుదారులతో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి సోమవారం నుండి కొత్త పద్ధతిని ప్రవేశపెట్టారు. అది ఏమిటి అనగా ధ్రువపత్రాలు విద్యార్థులకు ఉపయోగపడే కులం, ఆదాయం, స్థానిక దరఖాస్తులు చేయాల ని మీ సేవకు వెళ్తే అక్కడ నేరుగా మీసేవ నిర్వాహకులు డబ్బులు తీసుకునే పద్ధతిని తొలగించారు. దరఖాస్తుదారులు నేరుగా వారి ఫోన్ నుండి ఫోన్ పే ద్వారా కంప్యూటర్‌తో వచ్చే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చెల్లించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. దీనితో చాలా గ్రామీణ ప్రాంత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్లు లేక ఇబ్బందులు తప్పడం లేదు.

పోయిన ఫోన్ అప్పగింత




నవతెలంగాణ-ఆత్మకూర్

మండల పరిధిలోని జూరాల గ్రామానికి చెందిన వడ్ల ఆంజనేయులు తండ్రి వడ్ల శ్రీనివాసులు ఈ నెల 3వ తేదిన జూరాల గ్రామం నుంచి ఆత్మకూరుకు తన యొక్క మోటార్ సైకిల్ పై వస్తూ తన యొక్క మొబైల్ ఫోన్‌ని పోగొట్టుకున్నాడు. వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా శనివారం ఆత్మకూరు పోలీసులు CEIR అప్లికేషన్ ద్వారా బాధితుని ఫోన్‌నీ సింగంపేట గ్రామంలో ట్రేస్ చేసి అతనికి అప్పగించారు. ఆత్మకూరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ వి.నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్‌ని పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగిలించిన వెంటనే CEIR పోర్టల్‌లో తమ ఫోన్ యొక్క వివరాలు నమోదు చేయాలని తెలిపారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

- నాయకుల ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన పుణ్య మూర్తి మల్లయ్య(49) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచాలపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య మద్యం సేవించడంతో భార్య మల్లమ్మ మద్యం తాగొద్దని మందలించింది. దీంతో మల్లయ్య తాగిన మైకంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పురుగుల మందు తాగిన మల్లయ్యను కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ రెఫర్ చేశారు. హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. భార్య మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న నాయకులు కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి రూ.4వేలు, వ్యాప నిఖిల్ రెడ్డి రూ.5వేలు, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

మాంటిస్సోరిలో ఘనంగా స్ఫూర్తి డే



నవ తెలంగాణ-అలంపూర్

అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో ఆ పాఠశాల వ్యవస్థాపకురాలు కళ్యాణమ్మ వర్ధంతి సందర్భంగా స్ఫూర్తి 2024 కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కె.యన్.వి.రవి ప్రకాశ్, ప్రిన్సిపల్ పి.నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి, కళ్యాణమ్మ చిత్రపటాని పూలమాలతో అలంకరించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపన్యాసాలు, కవితా పఠనం, పాటల ద్వారా పీపీటీ ద్వారా కళ్యాణమ్మ జీవిత విశేషాలను వివరించారు. ఐదవ తరగతి విద్యార్థులు ఆంగ్ల రూపకం, బుర్రకథ ద్వారా, హిందీ కవితలు, పాటల ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కే.ఎన్.వి.రవి ప్రకాశ్ మాట్లాడుతూ ఒక సాధారణ మహిళ త్రివిక్రమ రూపం ధరించినట్లు, కళ్యాణమ్మ పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని, కృషితో నాస్తి దుర్భిక్షం అని నిరూపించారని, ఆమె జీవితం ఆదర్శప్రాయమైనదని కొనియాడారు. ప్రిన్సిపల్ పి.నాగలక్ష్మి మాట్లాడుతూ సంకల్పం, సాధన, సాఫల్యం ఈ మూడు త్రిరత్నాలను కళ్యాణమ్మ నమ్మి ఆచరించారని, నలుగురికి ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ధరణి ప్రక్రియను వేగవంతం చేయాలి

- అడిషనల్ కలెక్టర్ నగేష్

నవతెలంగాణ-మదనాపురం

ధరణి ప్రక్రియను వేగవంతం చేయాలని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం నాడు ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నాగేష్ మాట్లాడారు. ఇంతవరకు ధరణి ద్వారా సమస్యలు ఎన్ని పరిష్కారం అయ్యాయో తహసీల్దార్ అబ్రహాం లింకన్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమయానికి సిబ్బంది విధులకు హాజరయ్యే అంశాలపై ఆరా తీశారు. బాధితుల నుండి వచ్చే పిర్యాదులపై సత్వరమే స్పందించాలని వెల్లడించారు. అనంతరం రికార్డ్ గదిని చూసి అన్ని రికార్డులు సక్రమంగా ఉండేటట్లు చూడాలని జూనియర్ అసిస్టెంట్ శాంతమ్మకి సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అమీర్, ఆర్ఐ రాజేశ్వరి, సిబ్బంది శ్రీవిద్య, సుమతి, అనిత, శ్రీనివాసులు, సుజాత, రాజేష్ తదితరులు ఉన్నారు.





ఆత్మకూరు : పట్టణంలోనీ మండల తహసీల్దార్ కార్యాలయం నందు శనివారం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ధరణి దరఖాస్తులను వివిధ కేటగిరీలో ఉన్న టీఎం, 33, మ్యూ, సక్సెసన్, నాలా, డీఎల్ఎం, తదితర దరఖాస్తులను పెండింగ్‌లో ఉండకుండా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయమ్మ, సిబ్బంది నాగేంద్రప్రసాద్, సిబ్బందిపాల్గొన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ చైర్మన్‌గా శివసేనరెడ్డి







నవతెలంగాణ-వనపర్తి రూరల్

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శివసేన రెడ్డిని హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఆయన చాంబర్‌లో ఐక్య వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ ఐదు సంవత్సరాలలో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశారని ఎన్నో పోరాటాలు చేశారన్నారు. పార్టీ అధిష్టాన నిర్ణయానికి వనపర్తి ఎమ్మెల్యే టికెట్‌ను వదులుకున్నారని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పదవితో గౌరవం కల్పించినందుకు వనపర్తి జిల్లా తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని, రాబోయే కాలంలో వనపర్తికి ఇంకా మరిన్ని పదవులు తెచ్చి వనపర్తి అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఆయన వెంట శివకుమార్ నరేందర్ గౌడ్ శివశంకర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పెబ్బేరు : తెలంగాణ ప్రభుత్వం యువ నాయకుడు కే.శివసేనారెడ్డికి తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్‌గా ప్రకటించిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు వెంకట స్వామి, నాయకులు ప్రసన్నకుమార్, విజేయ్ కుమార్, ఆనంద్, ఆంజనేయులు, రామన్‌గౌడు, దేవన్న పాల్గొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం శివసేనారెడ్డిని హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో వారి ఛాంబర్‌లో పూల బొకేతో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో అంచలంచెలుగా ఎదుగుతూ గత ఐదేళ్లలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నో పోరాటాలు చేసి పార్టీ అధిష్టానం మేరకు ఈ పదవితో గౌరవం కల్పించినందుకు జిల్లా తరుపున ధన్యవాదాలు తెలిపారు. రాబోవు కాలంలో వనపర్తికి ఇంకా కొన్ని పదవులు తెచ్చి వనపర్తి అభివృద్ధికి అందరూ సహకరించాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, రాములు యాదవ్ పాల్గొన్నారు.

మదనాపురం : తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిని మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఆడిటోరియంలో పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శివసేనాను కలుసి హార్దిక శుభాకాంక్షలు తెలిపినట్లు మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్ తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కురుమూర్తి దేవస్థాన పాలక మండలి మాజీ సభ్యులు గోపిస్వామి, నాయకులు నెల్విడి విజయ్, సాయిబాబపాల్గొన్నారు.

నీట్, యూజీసీ విద్యార్థులకు న్యాయం చేయాలి

- జిల్లా ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు గంధం నాగరాజు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

నీట్, యూసీజీ 2024 ప్రవేశ పరీక్షలపై ఎడతెగని చర్చలు పార్లమెంట్ మొదలుకొని సుప్రీం కోర్టు వరకు నడుస్తున్నాయని జిల్లా ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు గంధం నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన దీన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రవేశ పరీక్ష విధానం ఎవరి ఆధీనంలో ఉండగలదో వారే ఎలాంటి తప్పిదానికైనా బాధ్యులు అనేది దాని సారాంశం అని దాన్ని గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. లీకేజ్ మాల్ ప్రాక్టీస్ అనే ఆరోపణలు సమాజం దృష్టికి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ 28రాష్ట్రాలు ఎనిమిది కేంద్ర పాలిత ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సరైన నిర్ణయం సకాలంలో తీసుకుంటే సరిపోయే దానికి సమస్యలు సాగదీస్తూ లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని ఆయన అన్నారు.

పూటకో మాట రోజుకు ప్రకటనతో దోబూచులాడుతున్నారని అసలు మూలాన్ని కనుగొనకుండా గుడ్డి సాకులతో తిమిం గలాలను వదిలి చేపలను వేటాడడం సామాన్యుడిని సైతం అబ్బుర పరుస్తున్నదని ఆయన అన్నారు దేశం లో అత్యధిక ర్యాంకులు ఏ రాష్ట్రంలో వచ్చినాయి. ఏ రాష్ట్రంలో అక్రమాలు జరిగాయనే అంశాలను కనుగొని తప్పిదాలు జరిగిన సెంటర్లో మాత్రమే మళ్లీ తిరిగి పరీక్ష నిర్వహించి చేస్తే సరిపోతుందని ఆయన అన్నారు. నీట్ ప్రధాన కన్వీనర్ సంబంధిత కేంద్ర మంత్రులపై తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటే సరిపోయే దానికి ఫాల్స్ ప్రెస్టేజ్ తో నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు క్షణక్షణం భయం కలిగిస్తున్నారని వారన్నారు. పోటీ ప్రవేశ పరీక్ష విధానం పట్ల విద్యార్థులకు విరక్తి కలిగిస్తున్నారని ప్రభుత్వ పెద్దలు న్యాయస్థానం ఈ అంశంపై యుద్ధ ప్రాతిపదికన అత్యవసర అంశంగా ఒక వారం షెడ్యూల్ తీర్పుతో వెల్లడించాల్సిన ఆవశ్యకత ఉందని వారన్నారు.

నేడు పేటలో విద్యుత్ అంతరాయం : ఏఈ

నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలో నేడు సత్యసాయి ఫీడర్‌లో ఉ.9గం. నుండి మ.12గం.ల వరకు, వీబీపీ ఫీడర్‌లో ఉ.10గం. నుండి మ.12గం. వరకు చిల్డ్రన్ ఆస్పత్రి ఫీడర్ కింద ఉ.11గం. నుండి మ.12గం. వరకు, యాదగిరి ఫీడర్ కింద ఉ.10గం. నుండి మ.1గంట వరకు ఉప విద్యుత్ కేంద్రంలో 11 కేవీ మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ మహమ్మద్ రఫీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. నారాయణపేట పట్టణంలో ఆదివారం ఉదయం 9గంటల నుండి 1.గంట వరకు ఉప విద్యుత్ కేంద్రంలో 11 కేవీ ఫీడర్ మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహమ్మద్ రఫీ తెలిపారు. సత్యసాయి ఫీడర్ కింద పర్మారెడ్డి కాలనీ, అశోక్ నగర్, బజరంగ్దళ్ కాలనీ, బాబా కాలనీ, బీసీ కాలనీ న్యూ గంజ్, సివిల్ -2 కింద కలెక్టర్ బంగ్లా, ఎస్పీ బంగ్లా, ఆర్టీసీ కాలనీ, సత్యసాయి కాలనీ, టీచర్స్ కాలనీలు ఉంటాయి. సివిల్-1 ఫీడర్ పరిధిలో బస్సు డిపో సాయివిజయ్ కాలనీ, సింగార్ బేస్ కాలనీ, సరాఫ్ బజార్, దర్గా ఏరియా, కుమ్మరి వాడి, దామరగిద్ద రోడ్, అగ్రహార్ పేట్ ఏరియా వస్తాయి, అలాగే చిన్న పిల్లల ఆస్పత్రి ఫీడర్ కింద పాత బస్టాండ్, మనోహర్ థియేటర్, ఆజ్కుంపేట్ ఏరియా రవితేజ స్కూల్ ఏరియా ఆర్డీవో ఆఫీస్ ఏరియా, మ్యాదర్వాడి ప్రభుత్వ హాస్పిటల్, పళ్ళ, వెజిటేబుల్ మార్కెట్ ఏరియా మహంకాళి స్ట్రీట్ కిందిగేరి, ఓపెన్వెల్ ఏరియా, జంగిటి గడ్డ, శివాజీ నగర్ తదితర ప్రాంతాలు వస్తాయి. అలాగే యాదగిరి ఫీడర్ కింద యాదగిరి రోడ్డు ప్రతిపా కాలేజ్ బ్యాక్ సైడ్ ఏరియా శాతవాహన కాలనీ ఏరియా గురుకుల స్కూల్ సత్యనారాయణ టెంపుల్ ఏరియా పళ్ళ ఎక్లాస్పూర్ రోడ్డు వస్తాయి. కావున విద్యుత్ వినియోగ దారులు, వ్యాపారస్తులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్



నవతెలంగాణ-వనపర్తి రూరల్

రైతు భరోసా ఇవ్వలేక ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులను కాంగ్రెస్ పార్టీ దగా చేస్తుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ రైతు భరోసా ఇవ్వలేకే ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులను ఈ కాంగ్రెస్ పార్టీ దగా చేస్తున్నదని వారన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినప్పుడు గుర్తుకు రాలేదా ప్రజాభిప్రాయ సేకరణ అని వారు ప్రశ్నించారు. డిసెంబర్ 12 తర్వాత అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ వెయ్యి రూపాయలే ఇచ్చారు. మేము రూ.1500 ఇస్తాం అన్న మాట నిజం కాదా, రాష్ట్రంలో 71 వేల రైతు కుటుంబాలు ఉన్నావని అందులో గత ప్రభుత్వం 69 వేల రైతు కుటుంబాల కు రైతుబంధు ఇచ్చిన సంగతి మీకు గుర్తుకు లేదా అని ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులు 92 శాతం భూమి కలిగి ఉన్నారన్నారు. ఆరు శాతం మంది 10 ఎకరాల నుంచి 30 ఎకరాల భూస్వాములు ఉన్నార న్న సంగతి అందరికీ తెలిసిన విషయమేనని 100 ఎకరాల పైన ఉన్నవాళ్లు జమీందారులు జాకీర్దారు లు రెండు శాతం ఉన్నారన్నారు. 8 శాతం ఉన్న ధనికుల కోసం 92 శాతం ఉన్న పేద రైతుల పొట్ట కొట్టడం న్యాయమా అని ప్రశ్నించారు. ఇక ఈ కాల యాపనలు కత్తిపెట్టి వెంటనే రైతులకు పెంచిన రైతు భరోసా ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని వారన్నారు. రైతుల అభిప్రాయ సేకరణ పేరుతో కలెక్టరేట్‌లో పెట్టి రైతులు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను లోపల కూర్చోనిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని తలపించే విధం గా అభిప్రాయ సేకరణ చేశారని పండించే రైతులు మాత్రం కలెక్టర్‌కి అర్థ కిలోమీటర్ దూరంలో పోలీసు నిర్బంధంలో పెట్టి ఉంచారని వారన్నారు. ప్రజాభి.ప్రాయ సేకరణలు కాంగ్రెస్ కార్యకర్తలే రైతులయ్యా రని వాళ్ళ అభిప్రాయాన్ని రైతుల అభిప్రాయంగా సబ్ కమిటీ స్వీకరించిందని వారు అన్నారు. ప్రతి పక్షాలను నిర్బంధించి అరెస్టు చేయడం ప్రజాపాలన నియంత పాలనా అని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంత మంది రైతులు ఉన్నారు. రాష్ట్రంలో సాగు భూమి ఎంత ఉందని వారు ప్రశ్నించారు. కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, స్టార్ రహీం, కంచరవి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము లు, మన్నెం, నందిమల్ల రాము, కడుకుంట్ల వెంకటేష్ , తోట శ్రీను, వజ్రాల రమేష్, సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి పాల్గొన్నారు.

ఘనంగా సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్‌లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ఎంపీ పీఎంపీ డాక్టర్లకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు శివరామరాజు, సుభాష్, లైన్స్ క్లబ్ సభ్యులు ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హనుమంతు, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గద్వాల్ కార్యకర్తలను కలుస్తా : కేటీఆర్



నవతెలంగాణ-గట్టు

ఆంజనేయులు గౌడ్‌తో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వ కంగా కలిసిన సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు నవ తెలంగాణ గట్టు హైదరాబాద్ నంది నగర్‌లోని కేటీఆర్ నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను ఆంజనేయులు గౌడ్‌తో కలిసి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గద్వాల్ నియోజకవర్గం రాజకీయ పరిమాణలపై, నియోజకవర్గ సమస్యలపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బాసు హనుమంతు నాయుడికి దిశ నిర్దేశం చేశారు. భవి ష్యత్తు మనదేనని.. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలవాలని సూచించారు. త్వరలో గద్వాల్ నియోజకవర్గానికి వచ్చి కార్యకర్తలు అందరిని కలుస్తానని తెలిపారు. అంతక ముందు, కేటిఆంకు పూలే బొకేను బాసు హనుమంతు నాయుడు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుకులు మోనేష్, నూరు పాషా, తిరుమ లేష్, ఎల్లందొడ్డి రాజు నాయుడు, రాజగోపాల్, బి.నాయుడు, బాసు గోపాల్, భీమేష్, పాల్గొన్నారు.

7

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

ఆదివారం | జూలై 14, 2024 | www.navatelangana.com



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

• కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి

విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సీఎల్‌ఆర్ విద్యా సంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీఎల్‌ఆర్ విద్యాసంస్థలో చదువుతున్న ఆర్‌జీ.రెడ్డి సహకార జూనియర్ కళాశాల, గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్య, కరికులం, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించాలని సూచించారు. అనంతరం పాటల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ మర్యాద ప్రకాశ్ రెడ్డి, ఎస్.సందీప్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్‌లు విడుదల చేయాలి

• ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు గౌడ్, ప్రేమ్ కుమార్



నవతెలంగాణ-అచ్చంపేట

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్, బలముల ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం వారు అచ్చంపేటలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ రూ.7వేల కోట బకాయిలు ఉన్నాయని, ఫీజు రియంబర్స్‌మెంట్ రాకపోవడంతో ఆయా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. దీనివల్ల విద్యార్థులు ఉన్నత విద్య దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలన్నారు. సొంత భవనాలు నిర్మించాలని, మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం.. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీధర్ రావు



నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాగర్‌కర్నూలు జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు ఎస్.మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఏం.పర్వత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పదవి విరమణ చేసిన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుదర్శన్ స్థానంలో నూతనంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీధర్ రావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కే.శ్రీధర్ రావు ప్రస్తుతం జడ్పీహెచ్‌ఎస్ బల్మూర్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఉద్యోగ ఆరంభం నుండి ఎస్‌టీయూలో కొనసాగుతూ సంఘంలో వివిధ స్థాయిలలో అనేక బాధ్యతలు నిర్వహిస్తూ సంఘానికి ఉపాధ్యాయులకు సేవ చేశారు. అనంతరం కే.శ్రీధర్ రావు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉండే జెడ్పి జీపీఎఫ్ పెండింగ్ బిల్లులు, పార్ట్ ఫైనల్ తదితర ఉపాధ్యాయుల సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల సతీష్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్.ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శి కె.రమేష్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణరావు, రాష్ట్ర సంఘ సభ్యులు సత్య నారాయణ, హనుమంత్ రెడ్డి, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, కే.సురేష్ బాబు, బాలస్వామి, రాజేష్ రామేశ్వరరావు, కరుణాకర్ రెడ్డి, వెంకటస్వామి, శ్రీనివాస ఆచార్యులు, నరసింహ నారాయణ, జమీల్ పాషా, జహంగీర్ పాషా, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

జిల్లా వాసులకు మరింత అందుబాటులోకి ప్రభుత్వ ఆరోగ్య వైద్య సేవలు



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా వాసులకు మరింత అందుబాటులోకి రానున్న ప్రభుత్వ ఆరోగ్యసేవలు 650 పడకలతో కొత్త ప్రభుత్వ ఆస్పత్రికి ఆరోగ్య శాఖ మంత్రి ఓకే చెప్పారని స్థానిక మ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి నాగర్‌కర్నూలు పట్టణంలోని మెడికల్ కళాశాల ఆవరణలో కొత్తగా 650 పడకలతో కొత్త ఆస్పత్రి మంజూరి కోసం లేఖ రాసి శనవారం ఆయనే స్వయంగా మంత్రి నివాసంలో ఆయనను కలువగా మంత్రి వెంటనే స్పందించి సరే అని సంబంధిత అధికారులకు విధి విధానాలు తయారు చేసి త్వరితగతిన సంబంధిత జీవో ఇవ్వవాల్సిందిగా సూచించారు.

చంద్రయ్య కుటుంబానికి అండగా నిలుస్తా...

• రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని చేర్యాకర్ గ్రామానికి చెందిన గొడుగు చంద్రయ్య కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేర్యాకర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన చంద్రయ్య కుటుంబాన్ని శనివారం గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. చంద్రయ్య చిత్ర పటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. చంద్రయ్య మృతి చాలా బాధాకరమన్నారు. పిల్లల చదువులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, మైసయ్య, శ్రీను, భీమరాజు, లాలయ్య, ఆమనగల్లు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్ తదితరులు ఉన్నారు.

అభయుడి సన్నిధిలో సీఐ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండ పేట పబ్బతి అంజనేయస్వామి దేవాలయంలో సీఐ నాగార్జున, ఎస్సై వీరబాబులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి, వహీదొద్దిన్, ఆదినారాయణ, రాజేందర్, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



20న మెగా కార్డియాక్ క్యాంప్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట

హైదరాబాద్ ప్రముఖ కేర్ ఆస్పత్రి వారి సౌజన్యంతో సీబీఎం ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఈనెల 20న మేగా కార్డియాక్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. మెగా సర్జికల్ క్యాంప్‌లో భాగంగా శనివారం ఆస్పత్రిలో పేదలకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు ఆపరేషన్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నెల రోజులుగా మెగా సర్జికల్ క్యాంప్ లో వివిధ రకాల వైద్య సేవలు ఆపరేషన్లు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. మెగా కార్డియాక్ క్యాంపులో భాగంగా హార్ట్, న్యూరో, ఆర్థోపెడిక్‌లకు సంబంధించిన వైద్య సేవలు అందించడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రభు, డాక్టర్ మహేష్, డా.బాల్ సింగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేముల శ్రీనివాస్ చర్య తీసుకోవాలి

• కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న
• 30ఏళ్ల క్రితం బోర్లు వేసిన రైతుల గుంజుకున్న వేముల శ్రీనివాస్



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆవులోని కుంట చెరువును కబ్జా చేసిన వేముల శ్రీనివాస్‌పై చర్య తీసుకోవాలని నిరసన చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామం ఆవులోని కుంట శికం భూమి సర్వే నెంబర్ 381లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమంగా వేముల శ్రీనివాసులు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకొని 30 సంవత్సరాల క్రితం బోర్లు వేసుకున్న రైతులయి దౌర్జన్యంగా బోర్లు గుంజుకున్నారు. కేఎల్‌ఐ కాల్వ ప్రభుత్వం డబ్బులు చెల్లించిన వేముల శ్రీనివాస్ అనే వ్యక్తి కాలువ దగ్గర ప్రజలు రాకపోకలు లేకుండా ఫినిషింగ్ ఏర్పాటు చేసి గేటు ఏర్పాటు చేశారు. అలా పెట్టడం వల్ల ప్రభుత్వ సొమ్ము ఆక్రమణకు గురి చేస్తున్నాడని నెల రోజుల నుండి పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు గ్రామ దళితులు ఫిర్యాదు చేసిన పరిష్కారం కాకపోవడం చాలా దారుణమన్నారు. గత ప్రభుత్వంలో కాకతీయ మిషన్ కింద ఊట కుంట నిర్మాణం చేపట్టిన (ఆవులోని కుంట) చెరువును వేముల శ్రీనివాస్ ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే కేవీపీఎస్ తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కుంట అలుగును నిర్మాణం వెంటనే చేపట్టాలని, ఫినిషింగ్ కంచెను తీసివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీ రైతుల భూములు పేదరికం ఆసరా చేసుకొని వాళ్ళ భూములు గుంజుకు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేముల శ్రీనివాసులు తన రాజకీయ పలుకుబడి చూసుకొని కొంతమంది రైతులను బెదిరిస్తున్నాడని, అది సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, సుదర్శన్, చిన్న కుర్మ, శ్రీనివాస్, రత్నయ్య, సుబ్బయ్య, శేఖర్, రమేష్, రాములు, కుమార్, బంగారయ్య, శాంతయ్య, లక్ష్మయ్య, చంద్రాయ, వేంకటయ్య పాల్గొన్నారు.



గుడి పేరుతో కోటి విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జా..?

• పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణం రోజు రోజుకు విస్తరిస్తుంది.. నివాస గృహాలు పెరుగుతున్నాయి. ఖాళీ స్థలాలకు తీవ్రమైన డిమాండ్ ఉంది. పట్టణ శివారులో అయితే గజం స్థలం విలువ రూ.6వేల నుంచి రూ.10వేలు వరకు ఉంది. పట్టణంలో నివాస ఇండ్ల మధ్యలో అయితే.. గజం స్థలం విలువ పదివేల వరకు ఉంటుంది. అలాంటిది దేవాలయం నిర్వహణ కోసం అంటూ కోటి విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కాంప్లెక్స్ నిర్మించారు. పట్టణంలోని పాత బజార్ గాంధీ విగ్రహం ఎదురుగా దాదాపు 160 గజాలపై స్థలం గుడి పేరుతో కబ్జా వ్యాపార దుకాణాలు నిర్మించారు. ఈ నిర్మాణాలకు మున్సిపాలిటీ అనుమతి కూడా లేదని తెలిసింది. పట్టణం లో కోటి విలువ చేసే ప్రభుత్వ స్థలం దేవాలయం పేరుతో ఆక్రమిస్తే అడిగే నాధుడే కరువయ్యారు. దుకాణాలు నిర్మించిన స్థలం ఎవరిది.. రెవెన్యూ అధికారు లు, మున్సిపల్ అధికారులు బహిర్గతం చేయవలసిన అవసరం ఉంది. పట్టణ ప్రజలకు వస్తున్న సందేహాలకు నివృత్తి చేయవలసిన బాధ్యత అధికారులపై ఉంది. ఇదే స్థలంలో మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహిస్తే మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుంది. కానీ అధికారులు ఈ దిశగా ఆలోచన చేయడం లేదని తెలుస్తుంది. గువ్వల బాలరాజు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బీఆర్‌ఎస్ కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఓట్లు విలువ చేసే స్థలాన్ని దేవాలయానికి దారదత్తం చేశారని ప్రచారం జరుగుతుంది. స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం నిర్మాణం చేశారు. ఈ స్థలం ప్రభుత్వానిదంటూ కొందరు పెద్ద మనుషులు చెబుతున్నారు. పాత భవనం ఉన్నప్పుడు ఇందులో బాలవికాస కేంద్రం, అంగన్వాడీ కేంద్రం,కొద్ది రోజులు రేషన్ డీలర్ షాప్ కూడా నిర్వహించినట్లు స్థానికులు చెప్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆస్తిని మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 12న శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ దుకాణాలను ప్రారంభించారు.



పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందికి.. కళాశాల విద్యా కమిషనర్ దేవసేన ప్రసంశ



నవ తెలంగాణ-బిజినేపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఇటీవలే అటానమస్ (స్వయం ప్రతిపత్తి) లభించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.విద్యారాణి తమ అధ్యాపక బృందంతో కలిసి తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ దేవసేన ను హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, సిబ్బందిని ప్రశంసించిన కమిషనర్ దేవసేన అటానమస్ కోసం కృషి చేసిన ప్రిన్సిపాల్ డా. ఎస్.విద్యారాణి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాలలో విద్యార్థినిలకు హాస్టల్ భవనం నిర్మిం చుటకు రూ.5కోట్ల 35 లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరుతూ నివేదికను సమర్పించగా, కమిషనర్ దేవసేన స్పందించి వచ్చే ఏడాది బడ్జెట్‌లో ఖచ్చితంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, విద్యార్థుల తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జాయింట్ డైరెక్టర్లు ప్రొ.జి.యాదగిరి, ప్రొ.డీఎస్‌ఆర్ రాజేందర్ సింగ్ కలిసిన వారు కళాశాల తరుపున సన్మానించారు. ప్రొ.రాజేందర్ సింగ్ గతంలో పాలెం డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పని చేశారని, వారు చేసిన కృషితో కళాశాలకు ప్రహరీ గోడ, RUSA నిధుల అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియంలు నిర్మించారని తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో లైబ్రేరియన్ కృష్ణయ్య, అధ్యాపకులు డా.నాగరాజు, శివ, యాదగిరి, మనోజ్ కుమార్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాలెం పూర్వ విద్యార్థు లు, గ్రామ పెద్దలు, ప్రజలు హాస్టల్ మంజూరు పై హర్షం వ్యక్తం చేసారు.

బాధితులకు న్యాయం చేసి సాయిబాబా ఫైనాన్స్‌పై చర్యలు తీసుకోవాలి

• మాజీ ఎంపీ విహెచ్.హనుమంతరావు



నవ తెలంగాణ-కందనూలు

అధిక వడ్డీ ఆశ చూపి మోసం చేసిన వ్యాపారి సాయి బాబా ఫైనాన్స్‌పై రెవెన్యూ పోలీస్ యంత్రాంగం సమన్వయంగా పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నేత విహెచ్.హనుమంతరావు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి ఆయన మోసాలపై వివరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందలాది మంది నుండి అధిక వడ్డీ చూపుతూ వందల కోట్ల రూపాయలు వసూలు చేశారని ఆ నిధులని ఏ బినామీపై వ్యాపారాలు చేశారో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి వాస్తవాలు తెలుసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన అనేకమంది భూనిర్వాసితులు ప్రభుత్వం ద్వారా అందిన పరిహారం మొత్తాన్ని అతని వద్ద ఉంచి అతడు చేసిన మోసానికి ఏం చేయాలో అర్థం కాలేనీ పరిస్థితుల్లో రైతులు ఉన్నారని అతని బంధువుల ఆస్తులపై కూడా నిఘా ఉంచి దోపిడీ నియంత్రించాలని కోరారు. డ్రగ్స్ మాఫియా కన్నా అధిక వడ్డీ ఆశ చూపి డబ్బులు స్వాహా చేస్తున్న మాఫియా అధికంగా ఉందని ఏ విధంగా డ్రగ్స్ నియంత్రించాం . అదేవిధంగా వీరి నుండి బాధితులను కాపాడాలని కోరారు. కేంద్ర మంత్రి అమిత్ షా కాంగ్రెస్‌పై బురద చదువుతున్నారని ఎమర్జెన్సీ తర్వాత అనేక పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం జరిగిందని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో అనేకమంది హత్యకు గురవుతున్న ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ఈ సమావేశంలో నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, పాపిరెడ్డి పాల్గొన్నారు.

బదిలీ అనేది ఒక ప్రక్రియ

• ప్రధానోపాధ్యాయులు రమేష్



నవ తెలంగాణ-కందనూలు

ఉద్యోగం చేసే ప్రతి ఉపాధ్యాయునికి బదిలీ అనేది ఒక ప్రక్రియ అని వారు సూచించిన విధంగా నడుచుకోవడం ప్రతి విద్యార్థి ధర్మమని ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు. మండల పరిధిలోని శ్రీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తు విడిగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు సుభాషిని పాఠశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు ఇష్టమైన ఉపాధ్యాయురాన్ని అతుక్కుని కన్నీటి పర్యమయ్యారు. అనంతరం తమ అనుభవాలు పంచుకున్నారు. అనంతరం బదిలీలో భాగంగా నూతనంగా జీహెచ్‌ఎంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయుడు రమేష్, తెలుగు ఉపాధ్యాయుడు గోవర్ధన్ రెడ్డి, పీడీ రాజన్ గౌడులను ఉపాధ్యాయ విద్యార్థి బృందం స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వర్, సంతోష్ రెడ్డి, లక్ష్మణ్, రేణుక, నాగరాణి, జూనియర్‌అసిస్టెంట్ గురుబ్రహ్మం పాల్గొన్నారు.

చెంచు, గిరిజనుల సమస్యలపై 15న ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

చెంచు, గిరిజనుల సమస్యలపై ఈనెల 15న కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిచనున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మండల పరిధిలోని మారేడు మాన్ దీన్నే, తీర్ణంపల్లి చెంచు గిరిజనుల కాలనీలలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా సహకారదర్శి అశోక్, పెద్దకొత్తపల్లి సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.దశరథం ఆధ్వర్యంలో గ్రామాలలోని చెంచు కాలనీ వాసుల సమస్యలపై సర్వే నిర్వహించారు. సర్వే చేయగా తీర్నాంపల్లి గ్రామ చెంచులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేవని వారు, రేషన్ కార్డ్స్ లేవు, చెంచులు, తాగడానికి భగీరథ వాటర్ రావడం లేదని బోర్ వాటర్ తాగడం వల్ల గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయని, గ్రామంలో ఏఎన్ఎం డాక్టర్స్ కూడా రావడం లేదని చెంచులు చెబుతున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అచ్చంపేట నుంచి నెలకు ఒకసారి వస్తున్నారని సమస్య వచ్చిన పట్టించుకోవడంలేదని ఏదో ఒక రోజు వచ్చి గ్రామానికి వచ్చి రికార్డులలో సంతకాలు చేసి వెళుతున్నట్టు గ్రామస్తులు తెలిపారన్నారు. వచ్చినట్టుగా రికార్డులు సంతకాలు చేసుకుంటున్నాడని, గ్రామాల్లో వీధిలైట్లు లేక రాత్రివేళ రోడ్డు మీదికి రావాలంటే భయం బయటికి రావడం లేదని, విష సర్పాలతో భయం గుప్పెట్లో తిరుగుతున్నామని చెంచువాసులు ఆవేదన వెల్లబుచ్చారని. సమయ పాలన పాటించని గ్రామపంచాయతీ కార్యదర్శి వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్పందించి చెంచులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ఆపదలో ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి..

• కాంగ్రెస్ మండల నాయకులు



ఊరుకొండ : ఆపదలో ఉన్న ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందించి ఆపద్బాంధవుడుగా నిలుస్తున్నాడని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. శనివారం మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన గుండాల మల్లమ్మ(55) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జకినాల పల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. తన వంతు సాయంగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య, నాయకులు కుడుముల శ్రీనివాస్ రెడ్డి, దార రమేష్, నీరటి ఆంజనేయులు, గుండాల చెన్నయ్య, దార రాజు, ప్రవీణ్, వెంకటయ్య, బంగారు, ప్రశాంత్, ప్రభాకర్, మల్లేష్, మహేష్, పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని.. ఫోన్‌లలో వాట్సాప్ లలో వచ్చే మెసేజీ లకు, లింకులకు, తప్పుడు సమాచారాలకు స్పందించరాదని సీఐ నాగార్జున అన్నారు. శనివారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామపంచాయతీ ఆవరణలో ఎస్సై వీరబాబు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమానికి సిఐ నాగార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల లోన్లు ఇస్తామని ఆశపెట్టి తమ అకౌంట్ లో డబ్బులు డ్రా చేసుకుంటారని.. సైబర్ నేరగాళ్ల మెసేజులకు మోసపోవద్దనీ తెలిపారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని.. తమ వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లింకులు, గూగుల్ మెసేజ్ లు ఓపెన్ చేసి మోసపోద్దని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని.. మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు వారి తల్లిదండ్రులకు కూడా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు చట్టం పైన.. సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళలకు ఆకతాయిల వల్ల వచ్చే ఇబ్బందులు అరికట్టేందుకు షీ టీమ్స్ ప్రత్యేకంగా పనిచేస్తున్నాయని.. మహిళలకు ఇబ్బందులు కలిగినప్పుడు 1960 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని.. అన్ని వేళల్లో అందుబాటులో ఉండే 100 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందజేసి న్యాయం పొందాలని తెలిపారు. ప్రజలందరూ సమానమేనని కుల మత బేద తారతమ్యం లేకుండా ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి నేరాలు అదుపు చేయడం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ల ద్వారా, అపరిచిత వ్యక్తుల ద్వారా ఏమైనా సమాచారం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మల్లేష్, కృష్ణ, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్ సాధించేదాకా పోరాటం : సీఐటీయూ



నవ తెలంగాణ - నారాయణపేట

అంగన్వాడీల టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ సాధించేదాకా పోరాడుతామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర అంగన్వాడీల 8వరోజు రిలే దీక్షలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.గత ఎనిమిది రోజులుగా అంగన్వాడీలు రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు.అంగన్వాడీల రిటైర్మెంట్ అయిన తర్వాత వేతనంలో సగం పెన్సన్ ఇవ్వాలని అన్నారు.అనంతరం సీఐటీయూ జిల్లా నాయకులు గోవిందరాజు, జోషి మాట్లాడుతూ కాంగ్రెస్ మెనుపెస్టోలో పేర్కొన్న విధంగా కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నేత బొక్కకాశీనాథ్ అంగన్వాడీలకు మద్దతు తెలిపి ప్రసంగించారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ, రమాదేవి, భారతి, విజయలక్ష్మి ,శారద ,రేణుక, లక్ష్మీదేవి తదితరులు ప్రసంగించారు.

బదిలీ అయిన ఎస్‌జిటి ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి : టీఎస్ యూటీఎఫ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బదిలీ అయిన ఎస్‌జిటి ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేసి,అవసరమైన చోట ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని టిఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రవిప్రసాద్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కె. తిప్పన్న అన్నారు. టిఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం శనివారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె. తిప్పన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి ఎస్.రవిప్రసాద్ గౌడ్ ముఖ్య అతిథి విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపిన బదిలీలుపదోన్నతులు సకాలంలో పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. బదిలీ అయిన ఎస్‌జిటి ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేసి, అవసరమైన చోట ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిదంగా పదోన్నతులలో మిగిలిన నాన్‌జాయినింగ్ పోస్టులకు రిషెడ్యూల్ ఇచ్చి పదోన్న తులు ఇవ్వాలన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 4 డి ఎ లను వెంటనే విడుదల చేయాలన్నారు.గత ప్రభుత్వం ఇస్తామన్న 10 వేల పిఎస్. హెచ్ ఎమ్ పోస్టులను మంజూరు చేయాలన్నారు. బిఎడ్ కలిగిన ఎస్‌జిటి లకు అవకాశం ఇవ్వాలన్నారు..ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిప్పన్న, ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి చక్రధర్, జిల్లా కార్యదర్శులు హనుమంత్ రెడ్డి,రమణ, చంద్రకాంత్, బీసన్న, తిలక్,తిమప్ప,, చిరంజీవి నాయుడు, శివ కుమార్, రాముడు, ప్రశాంత్, జయచంద్ర కుమార్ పాల్గొన్నారు.

అక్రమనకు గురవుతున్న పెద్ద చెరువు కట్ట స్థలం ?



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తికాకముందే కబ్జాకు గురవుతున్న పెద్ద చెరువు కట్ట చెరువు రెండవ అడుగ నీటి కాలువ అక్ర మాలకు ఉరి అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.అక్రమనకు గురవు తున్న పెద్ద చెరువు కట్ట గోన మైసమ్మ దగ్గర ఉన్న రెండవ అలుగు నీటి కాలువ మిని ట్యాంక్ బండుకు గొలుసు భూమి వదలకుండా కొందరు ప్రైవేటు వ్యక్తు లు కంచ ఏర్పాటు చేసిన కంచెను తొలగించాలని చర్చించుకుంటున్నారు. చెరు వు రెండవ అలుగు నీరు పెద్ద రోడ్ల వరకు కాల్వ తీసి అగు నీరు వెళ్లేటట్లు ఏర్పా టు చేయాలని ప్రజలు అనుకుంటున్నారు. ప్రజలు ఆశాఖలకు సంబంధించిన అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

చెట్టుకు ఉరేసుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

నవతెలంగాణ -అయిజ



చెట్టుకు ఉరేసుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన అయిజ మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకున్నది.ఎస్ఐ విజయ్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం అయిజ మండల కేంద్రానికి ఉప్పల క్యాంపు నివాసం మల్లికార్జున రావు, శారద దంపతులకు ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.పెద్దవాడైన చెన్న కేశవరావు బీటెక్ పూర్తి చేసి కొంత కాలంగా చెన్నైలో ఉద్యోగం చేశాడు.మానసిక సమస్యతో బాధపడుతు న్నాడు.చికిత్స కోసం స్వగ్రామం రావటం జరిగింది. అక్కడే ఉండి చికిత్స పొందుతు న్నాడు.ఈ నేపథ్యంలో అయిజ పట్టణం లోని ఉప్పలైడ్డి పేటలో తన చిన్నాన్న దగ్గరే ఉంటున్నాడు. టాబ్లెట్స్ వేసుకోవాలని పలు మార్లు చెప్పిన నిర్లక్ష్యం చేసేవాడని తెలిసింది. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున ఇంటి నుండి వెళ్ళి ఉప్పల రహ దారిలో ఉన్న మంచినీటిసంప్ సమీపంలో ఒక చెట్టు కొమ్మకు వెంటతెచ్చుకున్న తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ విజయ్భా స్కర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

డిఆర్ లను వెంటనే అందించాలి



నవతెలంగాణ -మక్తల్

పెన్షనర్స్ కు రావలసిన నాలుగు డీ.ఆర్ లను వెంటనే ప్రభుత్వము నగదు రూపంలో అందించాలని అధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి.గోపాలం అన్నారు. ప్రతినెల జరిగే పెన్షనర్స్ సమావేశంలో భాగంగా మక్తల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో జరిగిన సమావేశానికి అధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి.గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూయాభై మంది పెన్షనర్స్ పాల్గొని, పెన్షనర్స్ ల సమస్యలను అధ్యక్షులకు తెలియజే వాటిని పరిష్కరిస్తానని గోపాలం హామీ ఇచ్చారు. పెన్షనర్స్ కు రావలసిన నాలుగు డీ.ఆర్‌లను వెంటనే ప్రభుత్వము నగదు రూపంలో అందించాలని, పెన్షనర్స్ కు నగదు రహిత వైద్య సేవలు అందించాలని, ఈ ఫైలింగ్ చేసుకోవాలని,ఎవరైతే లైఫ్ సర్టిఫికెట్ అందించలేదు వారందరూ ఈ నెల చివరిలోగా యస్‌టిఓ ఆఫీసులో అందించాలన్నారు. ,పెన్షనర్స్ కు భవన నిర్మాణ కొరకు మూడువందల గజాలు ప్రభుత్వం కేటాయించాలని ప్రభుత్వాన్ని గోపాలం డిమాండ్ చేశారు.రిటైర్డ్ ఎంప్లాయిస్ ఏమైనా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని వాటిని నూటికి నూరు శాతం పరిష్కరిస్తానని బి. గోపాలం తెలిపారు.ఈ కార్యక్రమంలో యాభై మంది రిటైర్డ్ ఎంప్లాయిస్ ,నూతనంగా రిటైర్డ్ అయిన అరుణ టీచర్,టీ.కృష్ణయ్య,వై. చంద్రశేఖర్ లను సంఘంలోనికి ఆహ్వానిస్తూ వారిని సంఘం తరపున ఘనంగా బి.గోపాలం సన్మానించారు. సందర్భంగా మక్తల్ ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్,కృష్ణయ్య ,బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్, తదితరులు పాల్గొన్నారు

రైతులకు వ్యవసాయ అధికారులు సహకరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



రైతులు తమ పొలాల్లో నాణ్యమైన విత్తనాలు నాటుకొని మంచి పంటలు పండించేందుకు వ్యవసాయ అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశించారు.శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖ అధికా రులతో ప్రస్తుత వ్యవసాయ సీజనల్ పరిస్థితి పై సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు, ఏ పంటలు ఎక్కువగా సాగు చేశారని అడిగారు.ఇప్పటిదాకా కురిసిన వర్షపాతం వివరాలు, ప్రస్తుతం పంటలు ఏ దశలో ఉన్నాయో అడిగారు.వ్యవసాయ అధికారులు స్పందిస్తూ జిల్లాలో పత్తి, వరి, మిరప, కందులు ఎక్కువగా సాగు చేశారని, రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఎకరానికి ఎన్ని విత్తనాలు, ఎరువులు వాడుతున్నారని, నీటి లభ్యత వివరాలను మండలాల వారిగా అడిగి తెలుసుకున్నారు.క్రాప్ బుకింగ్ ఎంత వరకు అయిందాని అడిగి తెలుసుకున్నారు.ఫీల్డ్‌కు వెళ్లి క్రాప్ బుకింగ్ త్వరగాతిన చేయాలన్నారు.గతేడాది జులై ,ఆగస్టులో ఫర్టిలై జర్ దుకాణాల నుంచి రైతులు ఎంత మేర విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేశారో సోమవారంలోగా నివేదిక ఇవ్వాలని ఆదే శించారు.ఈ సమావేశంలో ఏడీయేలు వెంకటలక్ష్మి, సక్రియ నాయక్, సంగీతలక్ష్మి, ఆయా మండలాల ఏవోలు,పాల్గొన్నారు

సంక్షేమ పథకాలు అందేలా కృషి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలు పొందేందుకు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశించారు .శనివారం ఐడి ఓసిలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆరు గ్యారెంటీల అమలుపై సంబంధిత అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన ధరకాస్తులు ఎన్ని వచ్చాయని,ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మహలక్ష్మి క్రింద రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పొందేందుకు వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చారని అడిగారు. గృహ జ్యోతి పథకంను ఇప్పటివరకు ఎంతమందికి అమలు చేశారు, దరఖాస్తు చేసుకున్న వారిలో ఇంకా జీరో బిల్లు రాని వాళ్లకు నిబంధనల ప్రకారం అమలయేల కృషి చేయాలి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి, ఇందుకోసం ఎన్ని బస్సులు వినియోగిస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలన సేవా



కేంద్రాల ద్వారా సవరణలు ఎన్ని చేసుకున్నారని, మిగతా దరఖాస్తు దారులు సవరణలు చేసుకునేలా ఎంపిడిఓలు విస్తృత ప్రచారం గావించాల న్నారు. మహిళా శక్తిలో భాగంగా మహిళా శక్తీ కాంటీన్ , ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్,ఈవెంట్ మేనేజ్మెంట్,స్విచింగ్ సెంటర్లు,మైక్రో ఎంటర్ ప్రైసేస్ ,కస్టమ్ హైరింగ్ సెంటర్స్, మహిళా శక్తి మీ సేవ సెంటర్ల మరియు మిగిలిన అంశాలపై ఎన్ని యూనిట్స్ ఉన్నాయి, ఎంత ఇన్వెస్ట్మెంట్ అవుతుంది, ఎన్ని యూనిట్స్ ఐడెంట్టిపై చేశారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి క్రింద 20 మీ సేవ కేంద్రాల వివరాల నివేదిక ఇవ్వాలన్నారు. సోమవారం రోజున మహిళా శక్తీ అంశాలపై అన్ని మండలాల ఎంపీడీఓ ,ఏపీయం లతో సమావేశం నిర్వహించాలన్నారు. గద్వాల, ఐజలో సాధ్యమైనంత ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు సిద్ధం చేయాలన్నారు.వన మహో త్సవం కార్యక్రమంలో భాగం గా మండల, గ్రామాల వారిగా వివిధ శాఖలకు జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు ఎన్ని మొక్కలు పంపిణీ చేశారు, ఎన్ని నాటారో అడిగి తెలుసుకున్నారు. నాటిన మొక్కల రోజు వారి వివరాలను టి జి ఎఫ్ ఎం ఐ ఎస్ లో నమోదు చేసి డైలీ రిపోర్ట్ ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగరావు, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ , పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల, డిపిఓ వెంకట్ రెడ్డి, ఏ డి ఈ రమేష్ బాబు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

మఖ్తల్ అభివృద్ధేలక్ష్యం

- మఖ్తల్ ఆస్పత్రికి నర్సింగ్ కాలేజీకి కోసం కృషి చేస్తా
- డిగ్రీ కళాశాలకు స్వంత భవనం
- కలెక్టర్ తో కలిసి సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవతెలంగాణ - మక్తల్

పట్టణంలోని పాత బజార్, పరిసర ప్రాంతాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అన్ని రంగాలలో కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి మక్తల్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు.అనంతరం మఖ్తల్ పెద్ద చెరువును పరిశీలించారు.ఆ తర్వాత పాత బజార్ వద్ద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం ఇప్పటికే ఫైల్ పంపిం చామని,త్వరగా అనుమతి ఇస్తే వెంటనే పాత బజార్ వద్ద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించుకుంటామని అన్నారు.ఆతర్వాత మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిం చారు.పట్టణానికి మంజూరైన150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణంయూ ఆకారంలో నిర్మించేందుకు చర్యలు చేపడుతు న్నామని, దీంతో రాబోయే రోజుల్లో నర్సింగ్ కళాశాల సైతం మఖ్తల్ కు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇక యస్.సి బాలికల హాస్టల్, బాలుర ఉన్నత పాఠశాల వెనుక డ్రైనేజీ, రహదారి దారుణంగా ఉండటంతో వెంటనే సీసీ రోడ్డు, డ్రైనేజీకి నిధులు మంజూరు చేయా లని కోరారు.ఆ తర్వాత సంత బజార్ వద్ద నిర్మాణాన్ని పరిశీలించారు.డిగ్రీ కళాశాల కోసం సొంత భవనం లేదని, అదే విధంగా క్రీడా మైదానంకు, పశువుల సంత నిర్వహించేందుకు సైతం స్థలం కావాలని తహసిల్దార్‌ను కోరినట్లు చెప్పారు.ఇక మఖ్తల్‌కు



మంజూరైన కోర్టు కోసం,మహిళా సమాఖ్య భవనం,క్యాంప్ కార్యాల యాలను పరిశీలించారు.వీలైనంత త్వరగా కోర్టును ప్రారంభించాలని సూచించారు. దీంతో పాటు యంపీపీ ఆఫీస్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం అనుమతులు మంజూరు చేయాలని కోరారు.మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పూర్తి వివరాలతో ఫైల్ ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి తోపాటు కలెక్టర్ కు అందించామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ... మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై త్వరగా నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ సువర్ణరాజ్,యంపీడీవో గోవింద్ రావు,మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్,వైస్ చైర్మన్ అఖిల రాజశేఖరరెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గోలపల్లి నారాయణ, బల్ రాం రెడ్డి, బాల్చేడ్ మల్లిఖార్జున్, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి రాజేందర్, ఫయాజ్ , వాకిటి శ్యామ్, లొడ్డ అంజి, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులందజేత



నవతెలంగాణ - గట్టు

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండల వివిధ గ్రామంలోని లో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.గట్టు మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు 2,85,500 (2 లక్షల 85 వేల 500 రూపాయలు) మంజూరైనది కృష్ణ జ్యోతి లేట్ భారత్ కుమార్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. మల్లకంటెన్న కు (చికిత్స) నిమిత్తం 34000 రూపాయల చెక్కును. జయన్న కు (చికిత్స) నిమిత్తం 27000 రూపాయల చెక్కును. నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 22500 రూపాయల చెక్కును. భీమేష్ కు (చికిత్స) నిమిత్తం 18000 రూపాయల చెక్కును. మౌలాజీ కు (చికిత్స) నిమిత్తం 18000 రూపాయల చెక్కును. చిన్న బజారి కు (చికిత్స) నిమిత్తం 15500 రూపాయల చెక్కును. జితేందర్ కు (చికిత్స) నిమిత్తం 15000 రూపాయల చెక్కును. మొహమ్మద్ నౌరీన్ కు (చికిత్స) నిమిత్తం 13500 రూపాయల చెక్కును. శంకరమ్ కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును. సీత రామి రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును. నర్సింహులు బోయ గురు నడిపి కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును. నర్సింహులు బోయ గురు నడిపి కు (చికిత్స) నిమిత్తం 10500 రూపాయల చెక్కును. ఉరుకుంద కు (చికిత్స) నిమిత్తం 9000 రూపాయల చెక్కును. గోవిందు కు (చికిత్స) నిమిత్తం 6500 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జమ్ము రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఆలూరు రామయ్య శెట్టి, ఆనంద్ గౌడ, సిద్ధరామప్ప, రంగస్వామి, బజారి, మేస్త్రి తిమ్మప్ప, రామకృష్ణ నాయుడు, రాముడు, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, సిద్దు, మహేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండల వివిధ గ్రామంలోని లో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. నర్సింహులు కు చికిత్స నిమిత్తం 12000 రూపాయల చెక్కును. జయలక్ష్మి చికిత్స నిమిత్తం 7500 రూపాయల చెక్కును. నరేష్ కు చికిత్స నిమిత్తం 7500 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ రెడ్డి, వేణుగోపాల రావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం : డీఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



మక్తల్, కోస్గి సర్కిల్ పరిధి లోని పోలీసు అధికారులకు డిఎస్పి ఎన్. లింగయ్య శనివారం జిల్లా కేంద్రంలోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని డీఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి, ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని అన్నారు. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. ఆత్మహత్యల కేసులలో అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. మొహరం పండుగ సందర్భంగా తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో అప్రమత్తంగా ఉంటూ పండుగ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో సిఐలు చంద్ర శేఖర్, దస్రు నాయక్, ఎస్సై లు భాగ్యలక్ష్మి రెడ్డి, ఎండి నవీద్, ఎండి అబ్దుల్ ఖాదర్, బాల వెంకట రమణ, రామ్ లాల్ తది తరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ,ఆదర్శ పాఠశాల అనుబంధ బాలికల తనిఖీ

నవతెలంగాణ - ధన్వాడ

చిల్డ్రన్స్ అందరు హాస్ట ల్లో లో ఉన్నారా ఆజరు పట్టి కను శనివారం 12:30 సమయంలో తనిఖీ చేసిన సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ గారు అకస్మాత్తుగా తనిఖీ చేసా రు.ఈ సందర్భంగా చిల్డ్రన్స్ అందరు హాస్ట ల్లో లో ఉన్నారా ఆజరు పట్టి కను పరిశీలించారు. శనివారం ఆహార దిన పట్టికను అడిగి వసతులను తెలుసు కున్నారు.ప్రతి రోజు అందించే ఆహారం గురించి చిల్డ్రన్స్ ని అడిగారు. గవర్నమెంట్ వచ్చిన మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా,దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, హాస్టల్లో ప్రతి చోట శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. మైంటైన్ చేయాల్సిన రిజిస్టర్లను, సీసీటీవీ పోటేగి నిలను పరిశీలిం చారు. చైల్డ్ మూవ్మెంట్ రిజిస్టట్, చిల్డ్రన్స్ ని ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుం టున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారం తల్లిదండ్రులకి మరియు సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా రిజిస్టర్ తనిఖీ చేసారు. తల్లిదండ్రు లతో పర్మిషన్ మరియు సంతకాలు తీసుకుంటు న్నారా అని తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్ సంబంధిత అధికారి చేత పర్మిషన్ తీసుకోని రిజిస్టటర్స్ వ్రాయాలి అన్నారు. స్టాక్ ప్రతి రోజు ఎంట్రీ చెయ్యాలి, స్టాక్ రిజిస్టార్ ప్రకారం ఎంట్రీ ఉన్నాయా చూసారు ఇంట్రెస్ట్ లేని వాటిని రిజిస్టర్లకు అతి త్వరగా ఎంటర్ చేయమని హాస్టల్ సిబ్బందికీ ఆదేశించారు.లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్‌లో ఉన్నాయ చూసారు,వర్కింగ్ కానివి అతి త్వరలో రిపేర్ చేయించమని చెప్పారు. చిల్డ్రన్స్ కి ఇలాంటివి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్‌లో ఎంటర్ చేయాలన్నారు, చిల్డ్రన్స్ కు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ఉండేలా సూచించారు. హాస్టల్లో ఉన్న వారిని సొంత ఇంటి పిల్లల మాదిరిగా చూసు కోవాలని హాస్టల్ సిబ్బందికి ఆదేశించారు.

టైక్వాండో కరాటే శ్రీహరికి ఘన సన్మానం



నవతెలంగాణ - అయిజ

గద్వాల్ లోని బృందావన గార్డెన్ లో సెలబ్రేషన్స్, బ్లాక్ బెల్ట్ అవార్డింగ్ ప్రోగ్రామ్ని మాస్టర్ కె శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. వేల సంఖ్యలో విద్యార్థులను తీర్చిదిద్దిన మాస్టర్‌గా అత్యున్నత ప్రతిభను పొందిన మాస్టర్ గా కరాటే శ్రీహరి 30 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక బృందావన్ గార్డెన్ లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమ ంలో మాస్టర్ శ్రీహరి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు, సీనియర్ కోచ్ లు, క్రీడాకారులు విద్యార్థుల తల్లిదండ్రులు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో టైక్వాండో కరాటే క్రీడ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని బృందా వన్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో పట్టణానికి చెందిన పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులతో పాటు క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులతోపాటు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, ఎంతోమంది విద్యార్థులను తీర్చి దిద్దినటువంటి టైక్వాండో కరాటే మాస్టర్ కే శ్రీహరి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పాటు జిల్లాలోని వివిధ మండలాల్లో టైక్వాండో కరెక్టే విద్యార్థులను తయారుచేసిన మాస్టర్ శ్రీహరి సేవలను కొనియాడారు, ముఖ్యంగా తైక్వాండో కరాటే క్రీడలను నేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను మరియు సర్టిఫికెట్ల ద్వారా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు పొందే అంశాన్ని గురించి ప్రధానంగా తెలియజేశారు, అనంతరం 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్రక్రమన్ని నిర్వహించారు.38వ సబ్ జూనియర్ 7వ క్యడేట్, 41వ జూనియర్,40వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ తైక్వాండో కరాటే పోటీలను ముఖ్య అతిథుల సమక్షంలో ప్రారంభించారు, ఈ ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలలో బంగారు పతకాల సాధించిన వారు జూలై 19,20,21వ తేదీలలో మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని జోగులాంబ గద్వాల జిల్లా తైక్వాండో కరాటే అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టైక్వాండో కరాటే సీనియర్ కోచ్‌లు క్రీడాకారులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా గత నెలలో బ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారులకు కూడా అభినందనలు తెలిపారు.జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో కూడా పథకాలు సాధించి జాతీయస్థాయి లో కూడా మంచి ప్రతిభ ను కనబరిచి జిల్లాకి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో టైక్వాండో కరాటే రాష్ట్ర అధ్యక్షులు ముఠా శ్రీనివాస్, ఆనంద్, కృష్ణ, త్యాగరాజు, నారాయణ గౌడ్, బాబు నాయుడు తదితరులు ఉన్నారు,